క్లుప్తంగా

రూ.1.05 లక్షలు పలికిన గణపతి లడ్డు


లడ్డూతో కౌశిక్ మిత్ర బృందం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పాలకొండ రోడ్డులో ఉన్న విజయగణపతి ఆలయం వద్ద సోమవారం రాత్రి మహాలడ్డు వేలం వేశారు. కౌశిక్ మిత్రబృందం రు.1,05,000లకు దక్కించుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

24న పూర్వవిద్యార్థుల కలయిక

శ్రీకాకుళం కల్చరల్: బలగ మున్సిపల్ హైస్కూల్లో చదువుకున్న 1990–91 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థుల కలయిక ఈ నెల 24న హోటల్ గ్రాండ్‌లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బి.మనోహర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందుబాటులో ఉన్న వారు తప్పక హాజరుకావాలని, వివరాలకు 80746 71603 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

సంతోషిమాతకు జన్మనక్షత్ర పూజలు


సంతోషిమాత అమ్మవారు

శ్రీకాకుళం కల్చరల్: పాత శ్రీకాకుళంలోని సంతోషిమాత ఆలయంలో అమ్మవారికి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు మోదుకూరి కిరణ్‌శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి అష్టోత్తర శతనామార్చన, కుంకుమ పూజ, లలితా సహస్రనామ పారాయణ, నీరాజనం చేశారు.

ఇంటింటా జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే


పెంట గ్రామంలో జగనన్న సురక్ష సర్వే నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

జి.సిగడాం: మండలంలోని పెంట గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది మంగళవారం ఇంటింటికీ వెళ్లి వైద్య పరీక్షలు చేసి రోగాలపై సర్వే చేపట్టారు. గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నామని వైద్యాధికారులు పొన్నాడ హరితాశ్రీ, యశ్వంత్ తెలిపారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

టైలర్ల ఔదార్యం


సాయం అందజేస్తున్న సంఘ సభ్యులు

శ్రీకాకుళం అర్బన్: నగరంలోని చెవిటమ్మతల్లి సంక్షేమ సంఘం సభ్యుడు రమేష్ ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులకు జిల్లా టైలర్స్ సంక్షేమ సంఘం తరఫున రూ.6వేలు చెక్కును మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా టైలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు గొట్టిముక్కల పాపారావు, కోశాధికారి వి.వి.రమణమూర్తి, చెవిటమ్మ తల్లి టైలర్స్ సంక్షేమ సంఘ సభ్యులు తాతపూడి నరసింహులు, బి.కాళిదాసు, ఆర్.రాజారావు, ఆర్.రామారావు, కె.తులసీరాం, రామకృష్ణ, వెంకటరావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

వప్పంగిలో స్వచ్ఛత ర్యాలీ


ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

శ్రీకాకుళం న్యూకాలనీ: పరిసరాల పరిశుభ్రంగా ఉంటే వ్యాధులు దరి చేరవని వప్పంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఉమాకుమారి అన్నారు. మంగళవారం జిల్లా నీరు, పారిశుద్ధ్య కమిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛత, పారిశుద్ధ్యంపై విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీసీఓ కె.అమ్మాజీరావు, సచివాలయ ఈఏ కిరణ్‌కుమార్, పీడీ బి.మాధురి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సహస్ర దీపాలంకరణ


సహస్ర దీపాల సేవ

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని మొండేటివీధిలో లక్ష్మీగణపతి దేవాలయంలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మంగళవారం సహస్ర దీపాల సేవ నిర్వహించారు. షిరిడీసాయి సేవా సంఘం ఆధ్వర్యంలో భక్తులు వెయ్యి దీపాలు వెలిగించారు.

జయజయ శుభకర వినాయక..

వినాయక చవితి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. పల్లె పట్టణం అన్న తేడాలేకుండా ప్రతిచోటా గణనాథుడు కొలువుదీరాడు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాలతో పాటు భక్తుల ఇళ్లల్లోనూ పూజలందుకున్నాడు. నవరాత్రి వేడుకల సందర్భంగా అంతటా ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది.

–సాక్షి నెట్‌వర్క్


శ్రీకాకుళం కల్చరల్: వినాయకుడిని దర్శించుకున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు


శ్రీకాకుళం కల్చరల్: ఏపీహెచ్‌బీ కాలనీలో ఊయలపై వినాయకుడు


శ్రీకాకుళం కల్చరల్: విజయగణపతి ఆలయంలో ప్రత్యేక అలంకరణ..


మాహలక్ష్మీనగర్‌కాలనీలో జూనియర్ ఎన్టీఆర్ దేవర సినిమా రూపంలో..


శ్రీకాకుళం కల్చరల్:మావూరివీధిలో మంచుకొండల్లో


శ్రీకాకుళం కల్చరల్: రామకృష్ణానగర్ కాలనీలో ఊయల ఊగుతున్న వినాయకుడు


శ్రీకాకుళం కల్చరల్‌బలగ కాలభైరవాలయంలో లక్ష్మీగణపతి


శ్రీకాకుళం కల్చరల్: మండలవీధిలో జగన్నాథుని అవతారంలో..


అరసవల్లి: శ్రీశయన వీధిలో శ్రీకూర్మ అవతారంలో వినాయకుడు..



అరసవల్లి :వెలమవీధిలో అన్నదాత రూపంలో వినాయకుడు


గార: శిమ్మపేట జంక్షన్‌లో వినాయకుడు


అరసవల్లి : కాపువీధిలో అంతరిక్షంలో చంద్రయాన్ వినాయకుడు


శ్రీకాకుళం అర్బన్-శివ, పార్వతుల చేతుల మధ్య ఊయల ఊగుతూ కనిపిస్తున్న గణేషుడు


అరసవల్లి: రెల్లివీధిలో ఆదిత్యుని తిరువీధి రూపంలో వినాయక దర్శనం



శ్రీకాకుళంలోని దమ్మలవీధిలో..


శ్రీకాకుళం అర్బన్: ఎల్‌బీఎస్ కాలనీలో గణనాథుడు


శ్రీకాకుళం రైతుబజారు వినాయక మండపం వద్ద..


అరసవల్లి ఆదిత్యానగర్ మూడోలైనులో ఎడ్లబండిపై వినాయకుడు


కాపువీధిలో చంద్రయాన నమూనా



శ్రీకాకుళం కల్చరల్: కలెక్టర్ బంగ్లా వద్ద ఎస్సీకాలనిలో


శ్రీకాకుళం దమ్మలరెల్లివీధిలో..


రణస్థలం: పాతర్లపల్లిలో వినాయకునికి పూజలు నిర్వహిస్తున్న యువకులు


ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేటలో గణపతి ఊరేగింపులో కోలాట ప్రదర్శన


శ్రీశైనవీధిలో మునీశ్వరుని అవతారంలో..


లావేరు: చినమురపాకలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం


ఇఛిపురం సాలివీధిలో గణనాథుడు


జి.సిగడాం: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన భారీ వినాయక విగ్రహం

నిమజ్జనంలో లైఫ్‌సేవర్స్ సేవలు


నాగావళి నది వద్ద సేవలు అందిస్తున్న ఎస్‌కే సుభాన్ బృందం

శ్రీకాకుళం న్యూకాలనీ: లైఫ్ సేవింగ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఏపీ ఆధ్వర్యంలో నేషనల్ స్విమ్మర్ ఎస్‌కే సుభాన్ నేతృత్వంలో స్విమ్మింగ్ క్రీడాకారులు వినాయక నిమజ్జన సమయంలో సేవలందిస్తున్నారు. నాగావళి నది వద్ద లైఫ్ జాకెట్లను ధరించి, నది లోపలికి భక్తులు పోకుండా అప్రమత్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సుభాన్, అతని బృందాన్ని అసోసియేషన్ అధ్యక్షుడు సీహెచ్ వెంకెట్, మాస్టర్స్ స్విమ్మింగ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుప్పల వెంకటరావు, జిల్లా అధ్యక్షుడు బుక్కూరు ఉమామహేశ్వరరావు, కార్యదర్శి నౌపడ రాజారావు, సంఘ ప్రతినిధులు అభినందించారు.

నూతన పింఛన్ల పంపిణీ


పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల: మండలంలోని ధర్మవరం గ్రామంలో మంగళవారం నూతన ఫింఛన్లను ఎంపీపీ మోదలవలస చిరంజీవి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందిస్తుందన్నారు. కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా పాలన సాగుస్తున్న జగనన్నను మళ్లీ ఆశీర్వందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విప్ బగ్గు రాజారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు అంబటి రాంబాబు, అల్లు తులసీరావు, ఆబోతుల నర్సింగరావు, అల్లు సూర్యనారాయణ, గురువు రామారావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలి..

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాలని ఎంపీపీ మోదలవలస చిరంజీవి తెలిపారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమీక్ష నిర్వహించారు. గ్రామ వలంటీర్ల సహకారం తీసుకుని అర్హులైన ప్రతీ లబ్ధిదారునకు సంక్షేమ పథకాలను అందించాలని సూచించారు. పథకాలు వివరాలను సచివాలయం డాష్ బోర్డులో పొందుపర్చాలన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, సంక్షేమ సహాయకులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన జల్లువలస యువత


మంత్రి ధర్మాన ప్రసాదరావుతో జల్లువలస యువత

శ్రీకాకుళం రూరల్: రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావును గార మండలం జల్లువలస గ్రామానికి చెందిన యువత మంగళవారం పెదపాడు క్యాంప్ కార్యాలయంలోని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల ఆ గ్రామంలో యాతవీధికు చెందిన రోడ్డు వివాదంలో ఉండటంతో మంత్రి చొరవతో సమస్యను పరిష్కారమైంది. కార్యక్రమంలో ఎంపీపీ గొండు రఘురామ్, ముంజేటి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో రణస్థలం విద్యార్థుల సత్తా

రణస్థలం: రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో రణస్థలం ఐరిస్ పాఠశాల విద్యార్థులు సత్తాచాటారు. విశాఖపట్నంలో ఆదివారం జరిగిన 15వ రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో రణస్థలానికి చెందిన ఎ.భార్గవ్‌నాయుడు, కొత్తకోట్ల యశ్వంత్, జి.యక్షిత్ సాయి ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారని కరస్పాండెంట్ కె.హరికృష్ణ తెలిపారు. విద్యార్థులను కరాటే మాస్టర్ లక్ష్మణరావు, తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.

ఆర్థికసాయం అందజేత


వెంకటరావును పరామర్శిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

జి.సిగడాం: మండలంలోని సంతవురిటి గ్రామానికి చెందిన సవలాపురపు వెంకటరావు కాలేయ వ్యాధితో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, స్థానిక సర్పంచ్ బుడారి లక్ష్మణరావు తదితరులు మంగళవారం వెంకటరావు కుటుంబ సభ్యులను పరామర్శించి తమవంతు ఆర్థిక సహాయం అందించారు. మా నాన్నను బతికించండి! అనే శీర్షిక సాక్షి దిన పత్రికలో గత నెల 30న వార్త ప్రచురితమైంది. దీనిపై సాయికుమార్ స్పందించి మందుల కోసం ఆర్థిక సాయం చేశారు. ప్రతిఒక్కరూ సాయం అందించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బత్తుల సన్యాసిరావు, వడిశ మహేశ్వరరావు, దారబోయిన ధర్మారాజ్, నాయకులు చందనాల రామకృష్ణ రంగారావు, అబోతుల జగన్నాథం, చందనాల గణపతి, డకర కృష్ణ ఉన్నారు. దాతలు ముందుకు వచ్చి నా భర్తకు ప్రాణభిక్ష పెట్టాలని వెంకటరావు భార్య రాజేశ్వరి కోరుతున్నారు.